క్లుప్తంగా

బతుకమ్మ తయారీ మోడల్స్ ప్రదర్శన



వేములవాడరూరల్: వేములవాడ పరిధిలోని శాత్రాజుపల్లిలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం బోటనీ విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ తయారీ మోడల్స్ ప్రదర్శన నిర్వహించారు. బతుకమ్మ తయారీలో ఉపయోగించే వివిధ పూల ఆవశ్యకత, ఔషధ గుణాలు, సహజ పద్ధతిలో కుంకుమ తయారీ విధానం, ప్లాస్టిక్‌కు రసాయనాల వాడకంతో పర్యావరానికి కలిగే నష్టాలపై పోస్టర్, మోడల్స్ ప్రదర్శన ద్వారా వివరించారు. బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రామలింగేశ్వర శర్మ, వైస్ ప్రిన్సిపల్ లావణ్య, బోటనీ విభాగాధిపతి ఆర్ దీప్తి, అయేషా ఫాతిమా, ప్రోగ్రాం ఆఫీసర్ స్వప్న, అడ్వైజరీ కౌన్సిల్ మెంబెర్స్ జి. స్వప్న, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం



ఎల్లారెడ్డిపేట: రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని, వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలకు పెద్ద ఎత్తున రుణాలు ఇచ్చినట్లు తిమ్మాపూర్ సింగిల్‌విండో చైర్మన్ రామగిరి సుధీర్‌రావు, వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ అన్నారు. సోమవారం మండలంలోని రాచర్లతిమ్మాపూర్ సింగిల్‌విండో మహాజన సభ నిర్వహించారు. సంఘం తరఫున రైతులకు ఇచ్చిన రుణాలను సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఏడాదిలో 567 మంది రైతులకు రూ.4.25 కోట్ల రుణమాఫీ అయినట్లు తెలిపారు. నూతనంగా నియమితులైన ఏఎంసీ డైరెక్టర్ మర్రి నారాయణ రెడ్డిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. డైరెక్టర్లు సత్తిరెడ్డి, లక్ష్మణ్, నరహరి, అందే గంగవ్వ, గుగులోతు శ్రీరాం, సంఘం కార్యదర్శి కొండ శశిధర్‌గౌడ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి



మాట్లాడుతున్న అన్నాడి అనంతరెడ్డి

ఇల్లంతకుంట: రైతులు రుణాలు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని గాలిపెల్లి ప్యాక్స్ చైర్మన్ అన్నాడి అనంతరెడ్డి అన్నారు. మండలంలోని గాలిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం మహాజన సభ సమావేశం సోమవారం సొసైటీ ఆవరణలో జరిగింది. కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, ప్యాక్స్ వైస్ చైర్మన్ సింగిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కార్యదర్శి మల్లేశం, డైరెక్టర్లు నాగలక్ష్మి, శాంతమ్మ,రాంరెడ్డి, మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాల్లోని రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్మవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు తెలిపారు. మండలంలోని వెంకటాపూర్, హరిదాస్‌నగర్, పదిర గ్రామాల్లో రైతులు వరి కోతలు ప్రారంభించారన్నారు.

మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు

తంగళ్లపల్లి: మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్సై రామ్మోహన్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో వాహనాల తనిఖీ, డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. హెల్మెట్, సీటుబెల్ట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నియామకం

వేములవాడరూరల్: వేములవాడరూరల్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా సయ్యద్ ఆదిల్ పాషాను సోమవారం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షేక్ సాహెబ్ నియమించారు. ఈ మేరకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతులమీదుగా నియామకపత్రం అందుకున్నారు. తన నియామకానికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా మైనార్టీ శాఖ అధ్యక్షుడు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ముందస్తు బతుకమ్మ సంబరాలు



రాజన్న ఆలయ ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సిరిసిల్ల: బతుకమ్మలతో మహిళలు

సిరిసిల్ల/వేములవాడ/వేములవాడ అర్బన్: సిరిసిల్లలో సోమవారం పూలపండుగ నిర్వహించారు. లహరీ గ్రాండ్‌లో శ్రీలలితాదేవీ పద్మశాలీ కిట్టీ పార్టీ ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ వేడుకలు జరిపారు. కౌన్సిలర్ పత్తిపాక పద్మ, పద్మశాలీ సంఘం నాయకురాళ్లు గుజ్జె తార, ఆడెపు చంద్రకళ, కోడం అరుణ, ధరణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు కె.వింధ్యారాణి పాల్గొన్నారు.

బొడ్డెమ్మ వేడుకలు

బతుకమ్మ పండుగంటేనే వేములవాడకు ఎంతో ప్రత్యేకం. మట్టితో చేసిన బొడ్డెమ్మల ను కన్నెముత్తైదవులతో కడప దాటిస్తుంటారు. పూలతో చేసిన బతుకమ్మలను తీసుకొచ్చి రాజన్న ఆలయ ఆవరణలో ఒకచోట ఉంచి ఆడుతారు. అనంతరం ధర్మగుండంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ, బోనాల పండుగకు ఎంత విశిష్టత ఉందో బొడ్డెమ్మకు ప్రాధాన్యం ఉందని ఇక్కడి మహిళ, అర్చకులు చెబుతున్నారు.



వేములవాడ అర్బన్: బతుకమ్మతో విద్యార్థులు, అధ్యాపకులు

వేడుకలకు వేములవాడ వేదిక

రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులు జరుపుకుంటే వేములవాడలో మాత్రం అనాదిగా ఏడు రోజులకే బతుకమ్మలను నిమజ్జనం చేస్తుంటారు. దీంతో వేములవాడకు బతుకమ్మ పండుగకు ప్రత్యేకత సంతరించుకుంది. వేములవాడలో చిన్న బతుకమ్మకు రెండ్రోజుల ముందుగానే బొడ్డెమ్మ పండుగ సోమవారం ప్రారంభమయ్యాయి. పట్టణ మహిళలు రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, ఎర్రమట్టితో చేసిన బొడ్డెమ్మలను రాజన్న ఆలయ ఆవరణలోకి తీసుకొచ్చి ఆడిపాడారు. అనంతరం ధర్మగుండంలో నిమజ్జనం చేశారు. బుధవారం అమావాస్య కావడం, సోమవారం స్వామివారికి ఇష్టమైన రోజు కావడంతో బొడ్డెమ్మ పండుగను రాజన్న సన్నిధిలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నామని మహిళలు చెబుతున్నారు.

సంస్కృత పాఠశాల, కళాశాలలో..

పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల, కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాల్ ఆవుల మల్లారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ, అధ్యాపకులు చంద్రప్రకాశ్, రామకృష్ణ, తిరుపతి, అనిత, నాగజ్యోతి, నాగరాజు, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

ప్రతిఒక్కరూ వ్యాయామం చేయాలి

సిరిసిల్ల: ప్రతిఒక్కరూ వయసుతో తేడా లేకుండా వ్యాయామం చేయాలని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి అన్నారు. సిరిసిల్ల అంబేడ్కర్ వార్డు)లో రూ.6 లక్షలతో ఏర్పాటు చేయనున్న క్రీడా ప్రాంగణానికి సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పల్లెలు, పట్టణాల్లోనూ క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేయించారన్నారు. ఇక్కడ వ్యాయామశాల, క్రీడావస్తువులు, ఇతర వసతులు కల్పించి పట్టణ వాసులకు క్రీడాప్రాంగణాన్ని అందుబాటులోకి తెస్తామని కళాచక్రపాణి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, కౌన్సిలర్లు ఆకునూరి విజయ నిర్మల, జాగీరు నేరెళ్ల శైలు, భూక్యరెడ్డి నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌గౌడ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్రీడాప్రాంగణానికి భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

ఉద్యమకారులకు అండగా ఉంటాం

- జీసీ సంక్షేమశాఖ మంత్రి ప్రభాకర్‌గౌడ్
- టీజేఏసీ చైర్మన్ పర్శరాములు సంతాపసభ



పర్శరాములు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

ముస్తాబాద్: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. ముస్తాబాద్ టీజేఏసీ మండల చైర్మన్ బత్తిని పర్శరాములుగౌడ్ సంతాపసభను సోమవారం పోతుగల్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల కో కన్వీనర్ కనమేని చక్రధర్‌రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్ మాట్లాడారు. మంత్రి ఫోన్ ద్వారా సందేశాన్ని వినిపించారు. 2001 నుంచి పర్శరాములు తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేశాడని మంత్రి గుర్తు చేశారు. పర్శరాములు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ నాయకుడు చక్రధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు మృతి చెందితే కనీసం బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించలేదన్నారు. బీఆర్‌ఎస్ ఉద్యమకారులను ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, మాజీ జెడ్పీటీసీలు మెరుగు యాదగిరిగౌడ్, మల్లుగారి నర్సాగౌడ్, నాయకులు నర్సింలు, తిరుపతి, ధర్మేందర్, శ్రీనివాస్‌గౌడ్, మహిపాల్, శ్రీనివాస్, విశ్వనాథ్ తదితరులున్నారు.



ఉత్సాహంగా బ్లూడే వేడుకలు

సిరిసిల్లటౌన్: నీలి రంగు ప్రాధాన్యతను తెలియజేసేలా సిరిసిల్ల వెంకట్రావునగర్‌లోని విజ్ఞాన్ హైస్కూల్‌లో సోమవారం బ్లూ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు నీలిరంగు దుస్తులతో ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. కరెస్పాండెంట్ శ్రీగాధ గణేష్, కూనపులి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **కలెక్టర్‌కు వినతి**

సిరిసిల్ల అర్బన్: హమాలీకార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని పీఏటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. ప్రజావాణిలో కలెక్టర్‌కు వారు వినతిపత్రం అందించారు. కూలి రేట్లు క్వింటాలుకు రూ. 60 పెంచాలని, హమాలీలకు ప్రమాదబీమా కల్పించి హెల్త్‌కార్డులు అందించాలని కోరారు. ఇతర రాష్ట్రాల వారికి కాకుండా స్థానికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు.

● **ఆటో యూనియన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్**

వేములవాడఅర్బన్: వేములవాడ డివిజన్ ఆటో యూనియన్ ఎన్నికలు సోమవారం జరిగాయి. అధ్యక్ష పోటీకి ముగ్గురు అభ్యర్థులు సయ్యద్ ఉమార్, బత్తుల దేవరాజు, చంద్రగిరి శ్రీనివాస్ బరిలో ఉండగా ఎన్నికల్లో మొత్తం 1,289 ఓట్లు పోల్ కాగా 538 ఓట్ల మెజార్టీతో శ్రీనివాస్ గెలుపొందారు.

● **శంకుస్థాపన**

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని నాలుగో వార్డులో డీఎక్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న దేవీ నవరాత్రోత్సవాల మండపం నిర్మాణానికి సోమవారం కాలనీవాసులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల సింగిల్‌విండో వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణా రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, సిరిసిల్ల ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మాజీ ఎంపీపీ పడిగెల మానస, కురుమ సంఘం అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్, డీఎక్స్ యూత్ సభ్యులు శేఖర్, చందు, ప్రశాంత్, శ్రీకాంత్, మహేశ్, దిలీప్, గణేశ్, వేణు, చరణ్, మహిళలు పాల్గొన్నారు.

● **విద్యుత్ బకాయిలు నాలుగు కోట్ల పైనే..**

వీర్నపల్లి: మండలంలోని 17 గ్రామాల్లో విద్యుత్ బకాయిలు దాదాపు రూ.4కోట్ల పైచిలుకు ఉన్నాయని ఏఈ రమేశ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులు గృహజ్యోతి కంటే ముందే బకాయిలున్న బిల్లులు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించి సెస్ సంస్థకు సహకరించాల కోరారు.

● **చెత్త తొలగింపు**

గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేటలో గ్రామాభివృద్ధి కమిటీ చురుకుగా పనిచేస్తోంది. సోమవారం గ్రామంలోని పేరుకుపోయిన చెత్తాచెదారం, ముళ్ల పొదలను తొలగించారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సుద్దాల భూమయ్య, ఉపాధ్యక్షుడు తంగళ్లపల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి అల్లెపు రమేశ్, కోశాధికారి లింగం, గాలయ్య, మాజీ ఉపసర్పంచ్ దుబాసి రాజు, బోదాసు స్వామి తదితరులు పాల్గొన్నారు.

● **బాధిత కుటుంబానికి పరామర్శ**

తంగళ్లపల్లి: మండలంలోని చీర్లవంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఏనుగుల మల్లేశం ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, నాయకులు పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరినేని రాము, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

● **సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి**

సిరిసిల్ల అర్బన్: తిరుపతి లడ్డూ వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం ముందు విశ్వహిందూ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు చేపూరి అశోక్, నాయకులు ధనుంజయ్, రాములు, కిషోర్, శ్రీనివాస్, పురుషోత్తం, రవి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

● **అడవి పందులదాడిలో పంట ధ్వంసం**

గంభీరావుపేట: మండలంలోని గోరింటాలలో అడవి పందుల దాడిలో వరి పంట ధ్వంసమైంది. గ్రామానికి చెందిన బండ రాజయ్య, బందెల ఎల్లయ్య, రాగుల అంజిరెడ్డికి చెందిన వరి పంటను ధ్వంసం చేశాయి. మరో పది రోజుల్లో పంట చేతికందేదని, తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

● **విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి**

తంగళ్లపల్లి: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎంపీడీవో కే.లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని నేరెళ్ల ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను ఎంఈవో భూక్య రాజు, ఏపీఎం బత్తిని పరుశరాములు, ఏపీవో రాజనర్సయ్యతో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దుబ్బాక ప్రభాకర్, ఉపాధ్యాయులు గుండెల్లి నర్మద, హఫీజ, కావ్య, పంచాయతీ కార్యదర్శి సతీశ్, ఫీల్డ్ అసిస్టెంట్ పసుల శేఖర్, మహిళా గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ, అంగన్వాడీ టీచర్ పద్మ, వీవోఏ సంతోషిణి పాల్గొన్నారు.

● **పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి**

వీర్నపల్లి: మండలకేంద్రంతో పాటు బంజేరు, మద్దిమల్ల, రంగంపేట గ్రామాల్లో ఏఎన్‌ఎం ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎంలు మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అనంతరం జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం సుజాత, కీర్తి, చైతన్య, ఆశకార్యకర్తలు, సువర్ణ, మంజుల, చంద్రకళ పాల్గొన్నారు.

● **నలుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు**

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాగట్లపల్లి, రాచర్లగొల్లపల్లి గ్రామాల్లో సోమవారం పోలీసులు వాహన తనిఖీ నిర్వహించారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న నలుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ..ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

● **పౌరహక్కుల దినోత్సవం**

బోయినపల్లి: సమాజంలో పౌరుల హక్కులు కాపాడేందుకు, వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ పుష్పలత, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు కొట్టెపెల్లి సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని స్తంభంపల్లిలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు లేకుండా ఉండేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌ఐ ప్రభాకర్, అక్కెనపెల్లి ఉపేందర్, అక్కెనపెల్లి కరుణాకర్ తదితరులు ఉన్నారు.

● **అధ్యక్షుడిగా నర్సయ్య గౌడ్**

తంగళ్లపల్లి: మండలంలోని సారంపల్లి గీత కార్మికుల సంక్షేమ సంఘం (గౌడ సంఘం) నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుగ్గిళ్ల నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా కోల నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా గుగ్గిళ్ల ఆంజనేయులు, కోల పరశురాములు, అంబటి రాములు, గుగ్గిళ్ల మల్లేశం, శేఖర్, తిరుపతి, సత్తయ్య ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గానికి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కోల గంగారాం, రాములు, శ్రీనివాస్, ఎల్లయ్య, భూమేశ్, రాజయ్య, దేవరాజు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

● **స్వచ్ఛతా హీ సేవ**

ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు చదువుతో పాటు పరిసరాల శుభ్రతపై దృష్టిసారించాలని, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వాసరవేని పర్శరాములు అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీసేవా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళాశాలలో చెత్తా, చెదారం, ముళ్ల పొదలు తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ముస్తాబాద్: మండలంలోని కొండాపూర్ శివారులో రహదారి గుంతలమయంగా మారి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ముస్తాబాద్-ఎల్లారెడ్డిపేట రహదారిలో కొండాపూర్ మానేరు వాగు వద్ద రహదారి దెబ్బతింది. వెంటనే అధికారులు మరమ్మతు చేయాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : పంచాయతీ కార్యదర్శి, కొండాపూర్, రాజేశ్వర్‌రావు, సెల్ నెంబర్: 9700025953

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

రైతులకు అండగా ప్రభుత్వం

కోనరావుపేట: రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోనరావుపేట, కొలనూరు సింగిల్‌విండో సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు ప్రభుత్వం పంటలబీమా సౌకర్యం కల్పిస్తుందని, గత ప్రభుత్వ హయాంలో వడగళ్ల వర్షాలతో నష్టపోతే ఆదుకునే నాథుడే కరువయ్యాడన్నారు. ధాన్యం కొనుగోలు సమయాల్లో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తారన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులు పంటలను అమ్ముకునేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించారన్నారు. మండలాన్ని అన్నిరంగాల్లో ముందుంచేందుకు కృషిచేస్తానన్నారు. సింగిల్ విండో చైర్మన్లు బండ నర్సయ్య, రామ్మోహన్ రావు, వైస్ చైర్మన్లు అనుపాటి భూమిరెడ్డి, కాశవేని మహేశ్, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సీఈవోలు గాజుల రాజేశం, ధూమాల కేశవులు అన్ని గ్రామాల డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులు చర్చకు రావాలి



మాట్లాడుతున్న మ్యాన రవి

సిరిసిల్లటౌన్: అభివృద్ధిపై తాము మాట్లాడితే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని బీఆర్‌ఎస్ సిరిసిల్ల పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన రవి అన్నారు. సోమవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్లుగా సిరిసిలను ఎమ్మెల్యే కేటీఆర్ ఎంత అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసని కాంగ్రెస్ నేతలే కళ్లున్న కబోదుల్లా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని, కాంగ్రెస్ నేతలు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. సమావేశంలో నాయకులు దార్ల సందీప్, గడ్డం భాస్కర్, సబ్బని హరీష్, మునీర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారికి సన్మానం



గంభీరావుపేట: మండల విద్యాధికారిగా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన సంటి గంగారాంకు సోమవారం డీటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్సీలో సన్మానించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎర్ర సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి సుందరగిరి శీలకుమార్, జిల్లా కౌన్సిలర్లు దోసల మధు, దేవేంద్రం, దోసల శ్రీనివాస్, మోహన్, రాజు, బాలరాజు, గంగ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ అభియాన్

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయ హాల్‌లో సోమవారం పోషణ్ అభియాన్‌లో భాగంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల దేవి ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన, గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. ఆరేళ్లలోపు చిన్నారులతోపాటు తల్లులకు, కిశోర బాలికలకు ఎనీమియా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు సత్యవతి, వినుబాయి పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

ఎల్లారెడ్డిపేట: గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజేశ్వరి అన్నారు. రాచర్లగొల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు, సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరా భ్యాసం చేయించారు

కాంగ్రెస్ నాయకులవి బ్లాక్ మెయిల్ రాజకీయాలు



తంగళ్లపల్లి: కాంగ్రెస్ నాయకులవి బ్లాక్‌మెయిల్ రాజకీయాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, మాజీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉండగా ఒక్కసారి సిరిసిల్లలో అడుగు పెట్టని కేకే.మహేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వచ్చి కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నాడన్నారు. రేషన్ డీలర్ల నియామకాల్లో అవకతవకలు జరిగాయనేది బహిరంగ రహస్యమని రాత్రికి రాత్రే ప్రొసీడింగ్స్ ఇవ్వడం చూస్తేనే తెలిసిపోతుందన్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌పై అవాకులు చెవాకులు పేలితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ నాయకులు కొయ్యడ రమేశ్, నర్మెట బాబు, చిలివేరి చిరంజీవి, మీసాల కృష్ణ, బండి జగన్, గుండు ప్రేమ్, ఆసాని శ్రీకాంత్, అమర్ రావు, కృష్ణ, అనిల్, బొడ్డు శ్రీధర్, కరుణాకర్, శ్రీకాంత్ రావు, నక్క కొమురయ్య, శేఖర్, రమేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడి ఇంట్లో చోరీ

ఇల్లంతకుంట: దివ్యాంగుడి ఇంట్లో చోరీకి పాల్పడిన ఘటన మండలంలోని కందికట్కూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు వివరాల ప్రకారం ...కందికట్కూర్ గ్రామానికి చెందిన నార్ల శ్రీనివాస్ దివ్యాంగుడు. శ్రీనివాస్ ఇంటికి తలుపులు లేకపోవడంతో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి అతడిపై దాడిచేసి ఇంట్లోని రూ.80వేల నగదును ఎత్తుకెళ్లారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సోమవారం ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అక్కడికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో మాజీ ప్రభుత్వ సలహాదారు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపూర్ సేవా సంస్థ ప్రతినిధి మోతే దేవిరెడ్డి సోమవారం కోరారు. అవకాశాన్ని విద్యార్థులు, నిరుద్యోగులు, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు